# Second meeting of BRICS Sherpas and Sous Sherpas

May 28, 2021

# బ్రిక్స్ షెర్పాలు అలాగే సూ-షెర్పాల రెండో సమావేశం

మే 28, 2021

బ్రిక్స్ (బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికా) దేశాల షెర్పాలు అలాగే సూ-షెర్పాల రెండో సమావేశం భారత్ అధ్యక్షతన 2021 మే 25-28 తేదీల్లో జరిగింది. ఈ సమావేశానికి కార్యదర్శి (సీపీవీ & ఓఐఏ) శ్రీ సంజయ్ భట్టాచార్య, అదనపు కార్యదర్శి (ఆర్థిక సంబంధాలు) శ్రీ పి. హరీష్, భారత్ తరఫున షెర్పా మరియు సూ-షెర్పాలుగా సారథ్యం వహించారు. బ్రెజిల్‌కు చెందిన బ్రిక్స్ షెర్పా శ్రీ సార్క్విస్ జె.బి. సార్క్విస్; రష్యా బ్రిక్స్ షెర్పా శ్రీ సెర్గీ ర్యాబ్కోవ్, చైనా బ్రిక్స్ షెర్పా శ్రీ మా జోయాక్సు; దక్షిణాఫ్రికా బ్రిక్స్ షెర్పా శ్రీ అనిల్ సూక్లాల్ తమ ప్రతినిధి బృందాలకు నేతృత్వం వహించారు.

జూన్ 1న జరగనున్న బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశానికి సన్నాహాల గురించి బ్రిక్స్ భాగస్వాములు చర్చించారు. విదేశాంగ మంత్రుల సమావేశం కోసం విడుదల చేయాల్సిన పత్రాలతో సహా భారత్ యొక్క 2021 బ్రిక్స్ అధ్యక్షతకు సంబంధించి కీలక నిర్ణయాలు, ప్రకటనలపై వారు చర్చలు జరిపారు.

ఈ చర్చలు నిర్మాణాత్మక మరియు సుహృద్భావ వాతావరణంలో చోటుచేసుకున్నాయి. కోవిడ్-19 మహమ్మారి సవాళ్లు నెలకొన్నప్పటికీ, బిక్స్ దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించడంలో భారత తన అధ్యక్షతన అందించిన సానుకూల నాయకత్వాన్ని బ్రిక్స్ భాగస్వామ్య పక్షాలు కొనియాడాయి.

**న్యూఢిల్లీ**
**మే 28, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.